Visit us @ http://epaper.suryaa.com

సేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం, 01 సెప్టెంబర్ 2024

పేజీలు: 05



# సూర్య కథనానికి స్పందించిన విద్యార్థి సంఘం

## రాగూర్ కళాశాలపై బాన్సువాడ సబ్ కలెక్టర్ కు వినతి

- రాగూర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి..

- పర్మిషన్లు నిల్... అడ్మిషన్లు ఫుల్

- ఏఐపీఎస్యు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్.






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, ఆగష్టు 31**

గత కొన్ని రోజుల నుండి రాగూర్ కళాశాలలో జరుగుతున్న బాగోతం గురించి సూర్య దిన పత్రిక లో ప్రచురితం అవుతుంది. ఈ సందర్భంగా ఏఐపియస్యు విద్యార్థి సంఘం స్పందిస్తూ., శనివారం ఏఐపియస్యు నాయకులు బాన్సువాడ డివిజన్ సబ్ కలెక్టర్ కిరణ్మయి కి వినతి పత్రం అందజేశారు. బాన్సువాడ పట్టణంలో గల రాగూర్ కళాశాలకు అనుమతులు లేకున్నప్పటికీ హాస్టల్ నిర్వహించడం జరుగుతుందని ఏఐపిఎస్యు నాయకులు అన్నారు. ఇట్టి విషయమై సంబంధిత కళాశాల యాజమాన్యానికి ప్రశ్నించినప్పుడు సరైన సమాధానం లేకుండా, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అనే విధంగా మాట్లాడడంతో, రాగూర్ కళాశాలపై కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి ఇట్టి విషయాన్ని తమ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ డి ఐ ఈ ఓ సాకులు చెబుతూ కాలం వెళ్ళదిస్తున్నారని ఏఐపిఎస్యు నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ప్రశ్నిస్తున్న విద్యార్థి సంఘం నాయకులను, మీడియా ప్రతినిధులను తప్పుడు కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఏఐపియస్యు విద్యార్థి సంఘ నాయకుల ఆవేదం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐపిఎస్యు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయి కుమార్ మాట్లాడుతూ., బాన్సువాడ పట్టణంలో గల రాగూర్ కళాశాల హాస్టల్ కు పర్మిషన్ లేకుండా నడపడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాగూర్ కళాశాలలో కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేనటువంటి పరిస్థితి ఉందన్నారు. అర్హత కలిగిన అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అట్టి కళాశాలపై తగు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య

**బాన్సువాడ, ఆగష్టు 31, సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువు తున్న విద్యార్థిని ఉరివేసుకుని అత్మహత్య చేసుకుంది.



ఈ సంఘటన నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామంలోని ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్లో జరిగింది. పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం విద్యార్థిని లింగవాడ్ రక్షిత (15) వసతిగృహం బాత్రూంలో కిటికి గ్రీల్స్ కు చున్నితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని గుర్తించిన విద్యార్థినీలు అధికారులకు సమాచారం ఇచ్చారు. రక్షితది ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం హుస్నాపూర్ గ్రామం. లింగావడ్ రక్షిత ఐదు రోజుల క్రితమే కళాశాల వసతి గృహంలో చేరింది. అయితే విద్యార్థిని ఆత్మహత్యకు గల కార ణాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలాన్ని రూద్రుర్ సీఐ జయేశ్ రెడ్డి, ఎస్సై సాయన్న ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. రక్షిత తల్లిదండ్రులు రాకముందే అమే డేడ్ బాడిని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలిం చడంతో హస్టల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది.

## సాగునీటి కాలువల మరమ్మత్తుల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

- పంటలకు అదుపుగా నీటిని వాడుకోవాలి
- వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలి
- నాణ్యతమైన భోజనాన్ని అందించేలా చూడాలి
- మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 31**

పంటలకు అందించే సాగునీటి కాలువల మరమ్మత్తుల పనులను బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పర్యటించి పరిశీలించారు. శనివారం రెంజల్ మండలంలోని దూపల్లి, దండిగుట్ట, రెంజల్, నీలా, తాడిబిలోలి గ్రామాల శివార్లలో ఉన్నటు వంటి పంటపొలాలకు అందించే సాగునీటి కాలువలను, డి 52 కెనాల్, లిఫ్ట్ కాల్వలను ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులు వేసిన పంటలను కాపాడుకునేందుకు లిఫ్ట్ ద్వారా సాగునీరును అందిస్తున్న సందర్భంగా, కాలువలు శుభ్రంగా ఉంటే సాగునీరు సక్రమంగా అంది పంటలను కాపాడుకోవచ్చు అన్నారు. పంటలకు సాగునీరు అందించేందుకు ఉన్న కాల్వల పూడికల పనులను మరియు సిసి కి సంబంధించిన మరమ్మత్తుల పనులను నివేదిక తయారుచేసి వాటిని చేపట్టి పనులను చేయించడం జరుగుతుందన్నారు. రైతులు కూడా సాగునీరు వచ్చే దానిని వృధా చేయకుండా, నిమిత్త మాత్రంగా పంటలకు ఉపయోగకరంగా వాడుకోవాలన్నారు. వర్షాలు సరిగా లేకపోతే రాబోయే పంటను మార్పిడి చేపట్టాలన్నారు. వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని గ్రామాలలో దోమకాటు వల్ల డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభావితం అవుతున్నాయి కనుక ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో అపరిశుభ్రత లేకుండా చూడాలని, మురికి కాలువల వద్ద దోమకాటు మందులను చెల్లించాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య రాకుండా కూడా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో 75%కు పైగా మార్కులు వచ్చే విధంగా విద్యను బోధించాలని విద్యాశాఖ అధికారిని కి సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో వంట మనుషుల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్న వారి వద్ద డెమో భోజన వంటను చేపించాలని నాణ్యమైన భోజనం అందించిన వారికే ఇవ్వాలని, విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, డైరెక్టర్లు అంజయ్య, శ్రీనివాస్, సలీం, కాంగ్రెస్ కిషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, జిల్లా ,మండల నాయకులు సాయ రెడ్డి, జావీదోద్దీన్, సాయిబాబా గౌడ్, ధనుంజయ్, రాములు, గయసుద్దీన్, గంగకృష్ణ, ఒడ్డెక్క మోహన్, రఘు, లక్ష వార్ నితిన్, నరసయ్య, మోహన్, రవి, పోచయ్య, కార్తీక్, సాయిలు, హాజీ ఖాన్, పూరా?న్, భూమయ్య, గంగాధర్, ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ శ్రవణ్ కుమార్, ఇరిగేషన్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఏఈపిఆర్ అధికారులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రుద్రూర్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వార్డెన్‌ను

## వెంటనే సస్పెండ్ చేయాలని (ఏఐయస్బి) (టీయస్పి) విద్యార్థి నాయకుల డిమాండ్.







**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, ఆగష్టు 31**

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ ఫుడ్ అండ్ టెక్నాలజీ కళాశాల హాస్టల్ ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఈ సంఘటనపై శనివారం ఉదయం ఈ విషయాన్ని గుర్తించిన విద్యార్థి సంఘాల నాయకులూ ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్. ఏఐయస్బిజిల్లా అధ్యక్షులు బైరపూర్ రవీందర్ గౌడ్ టీ యస్ పి తెలంగాణ, స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ మాట్లాడుతూ., విద్యార్థిని మృతదేహాన్ని బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించడం, రుద్రూర్ సిఐ తల్లిదండ్రుల అనుమతి లేకుండా వాళ్ల అగ్రికల్చర్ కళాశాల వస్తున్నప్పటికీ కూడా వాళ్ళ మాటలు గాని విద్యార్థి సంఘాల మాటలు గాని వినకుండా విద్యార్థి సంఘాల పైన చేయి చేసుకోవడం విద్యార్థి సంఘాల పైన మండిపాటు ఎందుకని ఫ్రెండ్లీ పోలీస్ అంటూనే డిపార్ట్మెంట్ కు చెడ్డ పేరు తీసుకువచ్చే ఆలోచన సిఐ కి తగదని, సొంత నిర్ణయం మేరకు ఆగమేఘాల పైన మృతదేహాన్ని తరలించడం కరెక్ట్ కాదు అని చెప్తున్నా కూడా విద్యార్థి సంఘాల నేతలపై చేయి చేసుకోవడం కొంత ఆలోచించాల్సిన అవసరం ఉందని, అలాగే వెంటనే కళాశాల హాస్టల్ ప్రిన్సిపల్ ని, వార్డెన్ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబానికి ఒక 20 లక్షల రూపాయలు నష్టపరిహారం కానీ లేదా వాళ్ళ కుటుంబంలో ఒక గవర్నమెంట్ జాబ్ ఇవ్వవలసిందిగా కోరుకుంటున్నామని, లేని యెడల జిల్లా కలెక్టర్ ఆఫీసుని మరియు తెలంగాణ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీని ఏఐయస్బి, టీయస్పి ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరిచడం జరిగింది.

# నాణ్యమైన శనగ విత్తనాలని సరఫరా చేయాలి

## తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థకు రైతుల వినతి

**బిచ్కుంద, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్**

ప్రైవేటు విత్తన సంస్థలకు దీటుగా నాణ్యమైన శనగ విత్తనాలను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు తెలంగాణ రాష్ట్ర విత్తనాల అభివృద్ధి సంస్థకు తమ అభిప్రాయాలు తెలిపారు. బిచ్కుంద మండల కేంద్రంలోని రైతు వేదికలో శనగ విత్తనాలపై విత్తన డీలర్లు, రైతులతో వ్యవసాయ అధికారుల సమక్షంలో అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఏ విధమైన సబ్సిడీలు లేకుండా చేసిన నేపథ్యంలో రైతులకు సబ్సిడీ అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో తొందరలోనే మాట్లాడి రైతులకు సానుకూలమైన నిర్ణయం వచ్చేలా చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ ద్వారా సరఫరా చేసి విత్తనాలు మార్కెట్ లని ఆయా కంపెనీల ద్వారా వచ్చే శనగ విత్తనాలకు దీటుగా నాణ్యమైన సరఫరా చేయాలని గతంలో సరఫరా చేసిన విత్తనాలు పురుగు పట్టి విత్తనాలు నాసిరకంగా వచ్చేవని అంతేకాకుండా దిగుబడిని ఇచ్చే పలు రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని పలువురు రైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ అందించే విత్తనాలు నాణ్యమైన విదంగా అంతేకాకుండా ప్రభుత్వ తరపున రాయితీ



పైనను సబ్సిడీ పైన అందేలా చూడాలని పలువురు రైతులు మరియు ఆయా విత్తన ఏజెన్సీలు రైతుల సౌలభ్యాన్ని అధికారుల ముందు ప్రస్తావనకు తీసుకు వచ్చారు. సబ్సిడీపై సరఫరా చేసే శనగ విత్తనాలు పక్కదారి పట్టి పక్క రాష్ట్రాలకు తరలికుండా దళారుల పాలు కాకుండా అరికట్టి నేరుగా రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలతో రాయితీ విషయమై మాట్లాడి అందుబాటులో విత్తనాలు ఉంచేలా ప్రణాళికలు రూపొందిస్తామని సంస్థ అధికారులు ప్రజాప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ఆదినారాయణ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ వినయ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సంస్థ ఆర్ఎం విష్ణువర్ధన్, పీసీసీ డెలిగేట్ విటల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగాధర్ , కిసాన్ సెల్ ప్రెసిడెంట్ సాయిని అశోక్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**ఎల్లారెడ్డి, ఆగస్ట్ 31, సూర్య మేజర్ న్యూస్** : మూడు, నాలుగు రోజులపాటు వర్ష సూచన ఉండడంతో వర్షాలు బాగా కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి తాసిల్దార్ మహేందర్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలు ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అలాగే కూలిపోయే దశలో వున్న నివాసాల లో ఉండకూడదని పేర్కొన్నారు.

# గాంధారి ఏఎంసి చైర్మన్ గా పరమేశ్వర్

**గాంధారి, సూర్య మేజర్ న్యూస్, ఆగష్టు 31**



గాంధారి మండల మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సూచనల మేరకు చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు సభ్యులను నియమించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా గండివేట్ గ్రామానికి చెందిన, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రధాన అనుచరుడు బండారి పరమేశ్వర్, వైస్ చైర్మన్ గా గాంధారికి చెందిన ఆకుల లక్ష్మణ్ లను ప్రకటించారు. చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు మరో 12 మంది సభ్యులను కూడా ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కార్యాలయం ఒక ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసింది. కాగా ఈ విషయాన్నీ ముందే '**సూర్య దినపత్రిక** గత నేల జులై 30 వ తేదిన ప్రచురించింది.

# బాన్సువాడ మైనార్టీ పాఠశాలలో విద్యార్థిని మృతి.

**బాన్సువాడ, ఆగష్టు 31, సూర్య మేజర్ న్యూస్**



విద్యాలయాలు మృత్యువుకు నిలయాలుగా మారుతున్నాయి. నిజామాబాద్ జిల్లా రుద్రూర్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రశ్మిత శనివారం కళాశాల లోని బాత్రూంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటన మర్చిపోకముందే బాన్సువాడ మైనార్టీ పాఠశాలలో అంజలి అనే 12 ఏళ్ల బాలిక జ్వరం బారిన పడి మృతి చెందింది. పాఠశాల యాజమాన్యం సక్రమంగా విద్యార్థుల పట్ల పర్యవేక్షణ లేకపోవడం చిన్నారులు కూడా ప్రాణాలు వదులుతున్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం పడంపల్లి గ్రామానికి చెందిన అంజలి బాన్సువాడలోని మైనార్టీ పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. శుక్రవారం తీవ్ర జ్వరంతో బాధపడుతున్న అంజలిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. వరుస ఘటనలు జరగడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

# నేటి నుండి 30 (30) ఏ పోలీస్ యాక్ట్ అమలు.

## జిల్లా ఎస్పీ

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగష్టు 31**

కామారెడ్డి జిల్లాలో 30 (30)ఏ పోలీస్ అమలు లో ఉంటుందని జిల్లా ఎస్పీ సింధు శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సెప్టెంబర్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు పట్టణంతోపాటు జిల్లా వ్యాప్తంగా 30 (30 )ఏ పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. దీని ప్రకారం పోలీస్ అధికారులు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు ర్యాలీలు పబ్లిక్ మీటింగ్లు సభలు సమావేశాలు నిర్వహించరాదని తెలియజేశారు .అలాగే ప్రజాధనాన్ని నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టారని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని వారు తెలియజేశారు.. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేసినట్లు పోలీసులు తెలిపారు.



## గాడీల హనుమన్ ఆలయ వద్ద అన్నదానం

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 31

రెంజల్ మండల కేంద్రం శివారులోని గాడిల హనుమన్ ఆలయం వద్ద నాలుగవ శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో హనుమాన్ స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యం సమర్పించి అన్న ప్రసాదరణ కార్యక్రమాలను చేపట్టారు. శ్రావణ మాసంలో గత రెండు మూడు సంవత్సరాల నుండి నాలుగు శనివారాల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ శ్రావణ మాసంలో నాలుగవ శనివారం తో అన్నదాన కార్యక్రమాన్ని సంపూర్ణం చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధి రామేశ్వర ఆలయంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు

బిక్కనూర్, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయానికి శ్రావణమాసం చివరి శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండల వైద్యాధికారి హేమిమా ఆదేశాల మేరకు ఆలయ ప్రాంగణంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు ఉంటే మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది సతీష్, ఆశా కార్యకర్తలు రేణుక, గీత సిబ్బంది ఉన్నారు.



## భీమ్‌గల్ లో కోర్ట్ ఏర్పాటు చేయాలి.

భీమ్‌గల్, ఆగస్ట్ 31, సూర్య మేజర్ న్యూస్

భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో కోర్ట్ ఏర్పాటు చేయాలని సర్వ సమాజ్ కమిటీ సభ్యులు కోరారు. శనివారం సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ మొహమ్మద్ షబ్బీర్ కు కోర్ట్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. పట్టణంలో కోర్ట్ ఏర్పాటు చేసేందుకు 2007 లో అనుమతి వచ్చిందని అన్నారు. గెజిట్ నోటిఫికేషన్ కూడ రావడం జరిగిందని కొన్ని అనివార్య కారణాల వల్ల కోర్ట్ అట్టి కోర్ట్ ఆర్మూర్ కు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. కోర్ట్ ఆర్మూర్ లో ఉండడం వలన ఈ ప్రాంతం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని పేర్కొన్నారు. కోర్ట్ కేసులకు ఆర్మూర్ వెళ్లే వారు సమయానికి చేరుకోలేక పోతున్నారని తెలిపారు. భీమ్‌గల్ మున్సిపాలిటీ గా ఏర్పడిన సందర్భంగా ప్రభుత్వం కోర్ట్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. భీమ్‌గల్ కోర్ట్ ఏర్పాటు కు అన్ని అర్హతలు ఉన్న లో కోర్ట్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి సిపారసు చేయాలని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు శేవ్వ అశోక్, ఉపాధ్యక్షులు గంగ దాసు, లింబాద్రి, నర్సయ్య, సత్యనారాయణ, నవీన్, గంగాధర్, రంజిత్, అడ్వకేట్లు చైతన్య, సురేష్ తదితరులు ఉన్నారు.



## వికలాంగుల సాధికారత కోసం ప్రత్యేక పథకాన్ని ప్రకటించాలి

- అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలి
- ప్రజల మౌలిక సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం
- సమస్యల పరిష్కారం కోసం ఉద్యమలకు వికలాంగులు సిద్ధం కావాలి
- ఎన్ ఆర్ పి డి నిజామాబాదు జిల్లా 3వ మహాసభలో ఎన్ ఆర్ పి డి రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య





బోధన్, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్

వికలాంగుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాన్ని అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ ఆర్ పి డి) రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య డిమాండ్ చేశారు. శనివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ ఆర్ పి డి ) నిజామాబాదు జిల్లా 3వ మహాసభ బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ., దేశంలో తిండి లేక 10 కోట్ల మంది అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని అన్నారు. నిత్యావసర సరకుల ధరలు 300 శాతం పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురించేస్తున్నారని అన్నారు. జిఎస్టీ తీసుకువచ్చి ప్రజలపై భారలు వేసి సంపన్నులకు లక్షల కోట్ల రాయితీ ఇచ్చే హక్కు మోడీకి ఎక్కడిదాని ప్రశ్నించారు. పేదరికం తగ్గిందని చెపుతున్న మోడీ 81 కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణి ఎందుకు చేయాల్సి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు 2014 వరకు 55లక్షల కోట్లు అప్పు చేస్తే, మోడీ పరిపాలించిన 10 ఏండ్ల కాలంలో 113లక్షల కోట్ల అప్పు చేశారని, మోడీ పుణ్యాన దేశంలో ప్రతి ఒక్కరి తలపై 1,02,000 రూపాయల అప్పు పడిందని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. 10 లక్షల ప్రాథమిక ఉప వైద్య కేంద్రాలు ఉండాల్సిన చోట కేవలం లక్ష నలభై ఆరు కేంద్రాలతో అందరికి వైద్యం ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ 10 ఏండ్ల కాలంలో కేవలం 7 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చామని పార్లమెంట్లో ప్రకటించరని అన్నారు.రైల్వేలో ఉడవడం, కడగడం లాంటి పనుల కోసం 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే 1.25కోట్ల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేయాలని కుట్రలు చేస్తుంది. ఇప్పటి 2016 ఆర్ పి డి చట్టానికి కమిషనర్ ను నియమించలేదు. నేషనల్ ట్రస్ట్ కు చైర్మన్ నియమించలేదన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సాధికారతను ప్రోత్సాహించేందుకు మహిళా శక్తి క్యాంటిన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5 శాతం కేటాయించాలని ఉన్నప్పటికి మహిళా శక్తి క్యాంటిన్లలో ఎందుకు కేటాయించడం లేదన్నారు.మహిళా సాధికారత అంటే సకలాంగులైన మహిళల సాధికారత గురించి ఆలోచించడమే కాదని, మహిళా వికలాంగుల సాధికారత గురించి ప్రభుత్వాలు ఆలోచించాలని డిమాండ్ చేశారు.వికలాంగుల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగులు, వారి కుటుంబాలు దుర్భారమైన స్థితిలో ఉన్నాయని అన్నారు. వికలాంగుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులు, వారి కుటుంబ సభ్యులకు 25,000 ప్రత్యేక అలవెన్స్ చెల్లించే విదంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూలి కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రజల మౌలిక సమస్యలను పరిష్కారం చేయడం లేదన్నారు. పేదల సంపద అంత సంపన్నులకు దోచి పెడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధాని, అంబానీలా కోసం ఉందా లేదా పేద ప్రజల కోసం ఉందా అని ప్రశ్నించారు. ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారలు వేస్తున్నారని అన్నారు. నిత్యావసర సరకుల ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ కేంద్ర ప్రభుత్వం వాటా 5000 లకు పెంచాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులకు ఉపాధి చూపడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తూన్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నారని తెలిపారు. పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఎన్ ఆర్ పి డి రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బస్వారాజు మాట్లాడుతూ, జాబ్ క్యాలెండర్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పన కోసం ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజపాలనలో ఆసరా పెన్షన్స్ కోసం దరఖాస్తు చేసిన 24.85 లక్షల మందికి వెంటనే పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఉద్యమలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభల్లో ఏ ఐ కే యస్ జిల్లా అధ్యక్షులు గంగాధప్ప, పి యన్ ఎం జిల్లా కార్యదర్శి సిర్పాలింఘం, గ్రామ పంచాయతీ యూనియన్ కార్యదర్శి గంగాధర్, ఎన్ ఆర్ పి డి జిల్లా అధ్యక్షులు పి కవిత,జిల్లా నాయకులు గైని రాములు, రామ్ పటేల్, నాజీర్, సాయమ్మ, నాగమణి, లక్ష్మణ్, గోపాల్,, గోపాల్ గౌడ్, శ్రీనివాస్, ఎల్లయ్య, చింటూ, అస్మా బేగం, పెంట సాయిలు, గంగారాం లతో పాటు వివిధ మండలాల వికలాంగులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలి.

## ఆర్మూర్ ఏసిపి బస్వా రెడ్డి





ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 31 సూర్య మేజర్ న్యూస్.

గెలుపు ఓటమి లను సమానంగా స్వీకరించినప్పుడే నిజమైన ఆటగాడిగా గుర్తింపు పొందుతారని ఆర్మూర్ ఏసిపి బస్వా రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం చేపూర్‌లో గల క్షత్రియ పాఠశాలలో జరిగిన మండల స్థాయి టోర్నమెంట్ ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆటల పోటీలలో కూటమి చవి చూసిన క్రీడాకారులు నిరుత్సాహ పడ కుండా గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. విద్యార్థులకు చదువులతో పాటు క్రమశిక్షణ సంస్కారం ఎంతో అవసరమని ఆయన సూచించారు. అంతే కాకుండా శారీరక దృఢత్వానికి సహాయ పడుతుందని అన్నారు. ఉన్నతమైన చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆర్మూర్ తహసిల్దార్ గజానన్ మాట్లాడుతూ రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎదిగిన క్రీడాకారుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. 2018 సంవత్సరం తర్వాత మళ్లీ మండల స్థాయి క్రీడలు నిర్వహించడం జరిగిందని ఎంఈఓ రాజగంగారాం అన్నారు. క్షత్రియ విద్య సంస్థల కోశాధికారి అల్జాపూర్ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు శారీరక మానసిక ఎదుగుదలకు ఆటలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి విద్యార్థి తనకిష్టమైన వృత్తిని ఎంచుకొని దాని కసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు షీల్డ్, మెడల్స్ అందజేశారు. జూనియర్ బాలుర కబడ్డీ విభాగంలో విజేతలుగా జడ్పీహెచ్ఎస్ ఇస్సాపల్లి రన్నర్ గా జెడ్పీహెచ్ఎస్ మగ్గిడి, జూనియర్ బాలురు కోకో విభాగంలో విన్నర్గా జెడ్పీహెచ్ఎస్ ఫతేపూర్ రన్నర్గా టీజీ డబ్ల్యూఆర్ఎస్ పిప్రీ నిలిచారు. జూనియర్ వాలీబాల్ విభాగంలో విజేతలుగా జడ్పీహెచ్ఎస్ మగ్గిడి రన్నర్ గా టీజీ డబ్ల్యూ ఆర్ఎస్ పీప్రి నిలిచారు. జూనియర్ గర్ల్స్ కబడ్డీ విభాగంలో విన్నర్ గా జెడ్పీహెచ్ఎస్ మగ్గిడి రన్నర్ గా జడ్పీహెచ్ఎస్ పైప్రి, సబ్ జూనియర్ బాలికలు కబడ్డీ విభాగంలో విన్నర్ గా జెడ్పీహెచ్ఎస్ మద్దిడి రన్నర్ గా జెడ్పీహెచ్ఎస్ పిప్రె నిలిచారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ చేతనకుమారి, కో కన్వీనర్ లక్ష్మీ నరసింహ స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిడి, పిఈటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య రహితంగా కామారెడ్డి పట్టణం ఉండాలి.

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 31

కామారెడ్డి పట్టణంలో పారిశుద్ధ్య సమస్య రాకుండా శనివారం రోజున కామారెడ్డి పట్టణ మున్సిపల్ కార్యాలయం రెండు ట్రాక్టర్లను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రారంభించారు. పచ్చదనం స్వచ్చతనం లో కామారెడ్డి మున్సిపల్ రాష్ట్రంలోని ముందు వర్సాలు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ., కామారెడ్డి లో ఎన్నికల్లో పోటీ చేయకుండా కూడా కామారెడ్డి పుట్టిన గడ్డపై ఉన్న ప్రేమతో అభివృద్ధికి కృషి చేస్తున్నానని, అందరూ కలిసి రావాలని కామారెడ్డిని అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. ఎన్నికల వరకే పార్టీలు పంథాలు పట్టింపులు ఎన్నికల తర్వాత అభివృద్ధి పైన దృష్టి పెట్టాలన్నారు.. ప్రజా దర్బార్ పెట్టి కామారెడ్డి మున్సిపల్ లో తీర్మానం చేయండి కామారెడ్డి పట్టణాన్ని కార్పోరేషన్ గా తీర్చిదిద్దుతా అభివృద్ధిని వదిలేసి అభివృద్ధిని అడ్డుకోవడంలో పోటీపడుతున్నారని ఆయన అన్నారు. కామారెడ్డిలో జరుగుతున్న అభివృద్ధిపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు తప్ప ఏమి చేయలేకపోతున్నారని తెలిపారు. దీంతో కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధిలో 10 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోతుందని కామారెడ్డి నియోజకవర్గంలో పని చేయడానికి అధికారులు ఎవరు ముందుకు రావడం లేదని ఆయన అన్నారు. పనిచేస్తున్న అధికారులు వేరే దిక్కు వెళ్లిపోతున్నారని తెలిపారు. కామారెడ్డి పట్టణానికి ప్రత్యేక నిధులు ద్వారా 240 కోట్లతో జలాల్పూర్ నుంచి మల్లన్న గుట్ట వరకు త్రాగునీరు పైపులైన్ల కొరకు నిధులు మంజూరు చేయించాను అని తెలిపారు. కామారెడ్డి మున్సిపాలిటీకి అమృత్ స్కీం కింద 93 కోట్ల పనులకు టెండర్లు పూర్తి చేశామన్నారు. కామారెడ్డి పట్టణాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని, కామారెడ్డి నియోజకవర్గం 1200 కోట్లు అవసరం ఉండగా రేవంత్ రెడ్డి 200 కోట్ల రూ. మంజూరు చేశారని తెలిపారు. దీని ద్వారా రెండు లక్షల 54 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంద న్నారు. కామారెడ్డి పట్టణంలో కరెంటు సమస్య లేకుండా తీర్చడానికి త్వరలో కామారెడ్డి పట్టణానికి ప్రత్యేక నిధుల ద్వారా 133 ఆబ్లిక్ 11 సబ్ స్టేషన్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం హిందూ ప్రియా , మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పాత శివ కృష్ణమూర్తి, రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉరుదొండ అనిత, భూమేష్ యాదవ్ గణేష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూ..తూ.. మంత్రంగా

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం.

రాజంపేట, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 31



స్వచ్ఛదనం- పచ్చదనం అనే కార్యక్రమం తూతూ మంత్రంగా నిర్వహించారని గ్రామ ప్రజలు అన్నారు. వర్షాకాలం మొదలై నెల రోజులు అవుతున్నాగాని ఇప్పటికి గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ గాని, దోమల నివారణ కొరకు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పది రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులకు ప్రభుత్వం ముందు జాగ్రత్తగా నిధులు విడుదల చేసి పది రోజుల ప్రణాళిక చేపట్టారన్నారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం నుండి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా కొత్తగా వచ్చిన పంచాయతీ సెక్రటరీలకు తలకు మించిన భారం మోపుతూ పనులు చేయించడం వింతగా ఉందన్నాడు. గతంలో ఉన్న కొంతమంది పంచాయతీ సెక్రెటరీలు తమ చేతి నుంచి డబ్బులు ఖర్చు పెట్టి పనులు చేస్తే ఒక మండలం నుంచి ఇంకొక మండలం బదిలీ చేయడం ద్వారా వారు ఖర్చు పెట్టిన డబ్బులు ఇంతవరకు చెల్లించకపోవడం హేయమైన చర్య అని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు సైడ్ చెత్తాచెదారం పేరుకుపోయి, రోడ్డు మధ్యలోకి పిచ్చి మొక్కలు రావడం ద్వారా వర్షపు నీళ్లు ప్రధాన కూడలిలో నిలువ ఉండి ప్రజలకు ఇబ్బందిగా ఉందంటున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా చేయాలంటే ఐదు రోజుల ప్రణాళిక సరిపోదని అన్నారు. ప్రతి గ్రామానికి నిధులు విడుదల చేయాలని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం 10 నుంచి 15 రోజుల పెట్టి గ్రామాలను శుభ్రంగా ఉంచాలని . ప్రజలు డెంగీ, మలేరియా వంటి రోగాల బారిన పడకుండా చర్య తీసుకోవాలని, అధికారులు పూర్తి బాధ్యత తీసుకొని గ్రామాలలోని పనులు నిర్వహించాలని కోరారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## నిజామాబాద్ 2 డిపో మేనేజర్ సాయన్న

నిజామాబాద్, ఆగస్ట్ 31, సూర్య మేజర్ న్యూస్





నిజామాబాద్ బస్ డిపో 2 లో అర్ టి సి డ్రైవర్స్ ఆకుల హన్మండ్లు, సాయిలు, ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమం నిజామాబాధ్ అర్ టి సి డిపో 2 లో ఆదివారం ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ సాయన్న మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఉద్యోగికి పదవి విరమణ వుంటుందని అన్నారు ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు 28 సంవత్సరాలు ఆర్టీసీకి అంకితమై నిజాయితీగా నిర్భయంగా ఉద్యోగం చేస్తూ అందరి మన్ననలను పొంది ఈ రోజు పదవి విరమణ పొందిన వారికి కృతజ్ఞతలు తెలిపారు పదవీ విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగులు ఆకుల హనుమండ్లు, సాయిలు ఇకనుంచి తమ శేష జీవితాన్ని హాయిగా కుటుంబ సభ్యులతో వారి పిల్లాపాపలతో మన వళ్ళతో గడపాలని ఆయన అన్నారు,అనంతరం పదవి విరమణ పొందిన అర్ టి సి డ్రైవర్స్ ఆకుల హన్మండ్లు, సాయిలు మాట్లాడారు అర్ టిసి మాకు ఉద్యోగం అనే ఉపాధి కల్పించిందని అర్ టి సి నిజామాబాద్ డిపో2 కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో అర్ టి సి నిజామాబాద్ డిపో మేనేజర్ సాయన్న ను పదవి విరమణ పొందిన ఉద్యోగులు శాలువా తో సన్మానించి పూల బొకే ను అందించారు ఈ కార్యక్రమం లో నిజామాబాద్ అర్ టి సి డిపో 2 కు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ తిరుపతి, ట్రాఫిక్ ఇంచార్జీ సావిత్రి, నిజామాబాద్ ఆర్టీసీ కార్మికులు తదితర బంధు మిత్రులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబ నిర్ధారణ ప్రక్రియ పరిశీలన

బిక్కనూర్, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణమాఫీ 2024లో భాగంగా రైతు కుటుంబా నిర్ధారణ ప్రక్రియను శనివారం పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిని రాధారెడ్డి ఆధ్వర్యంలో నిర్ధారణ ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా రుణమాఫీ పొందిన రైతులు రేషన్ కార్డు లేని వారు కుటుంబ నిర్ధారణ లో భాగంగా సభ్యుల ఆధార్ కార్డులు, ధ్రువీకరణ పత్రాలను వ్యవసాయ అధికారులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ లో అప్లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లత రైతులు పాల్గొన్నారు.



## బాధిత మహిళలకు రక్షణ సఖి కేంద్రం.

### మహిళా న్యాయమూర్తి హారిక.

ఎల్లారెడ్డి, ఆగస్ట్ 31, సూర్య మేజర్ న్యూస్

సఖి కేంద్రంతో మహిళలకు రక్షణగా ఉంటుందని ఎల్లారెడ్డి మహిళా న్యాయమూర్తి హారిక అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మండలంలోని మీసన్ పల్లి రైతు వేదికలో జిల్లా స్థాయి సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహిళా న్యాయమూర్తి హారిక మాట్లాడుతూ., గృహహింస, వరకట్న, వేధింపులకు గురైన బాధిత మహిళలకు సఖి కేంద్రంలో రక్షణ ఉంటుందని అన్నారు. మహిళలకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజంలో స్త్రీలు కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొంటున్న హింసలను గృహ హింస అంటారని ఇది 2005 లో చట్టంగా వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ రవీంద్ర నాయక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ముగ్గురిపై విధి కుక్కల స్వైర విహారం.

ఎల్లారెడ్డి, ఆగస్ట్ 31, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో శనివారం సాయంత్రం రోడ్డు మీద వెళ్తున్న ముగ్గురు వ్యక్తులపై వీధి కుక్కలు, సైర్వ విహారం చేసి గాయపరిచాయి. స్థానికులు గమనించి పోచయ్య అనే వ్యక్తికి తీవ్రంగా గాయాలు కావడంతో ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. విధి కుక్కల బెడద వలన పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా తీవ్రంగా గాయపరుస్తున్నాయని పంచాయతీ అధికారులు స్పందించి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.



## పారిశ్రామిక ప్రగతితో సామాజిక అభివృద్ధి సాధ్యం

### స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు






సదాశివనగర్, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్

పారిశ్రామిక ప్రగతితో సామాజిక అభివృద్ధి సాధ్యమని స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి %ు+××జ% ఇండస్ట్రియల్ పార్కులో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ లతో కలిసి వివేక్ ఆగ్రోస్ (బయో) ప్రోడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ., 675 ఎకరాలలో ఇక్కడ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయడం జరిగిందని, పారిశ్రామిక ప్రగతితో సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ నిర్మాణం వలన స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. యువతకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలలో నియమించాలని సూచించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల జీవితాలను బాగుపరిచే కార్యక్రమం ఇది అని అన్నారు. లింగంపల్లి, జనగామ, కరడపల్లి తోపాటు పరిసర గ్రామాలలో ఉద్యోగ అవకాశాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగైతాయని అన్నారు. ఒకరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని 250 నుంచి 300 మందికి ఉద్యోగాలు నేరుగా దొరుకుతదని అన్నారు. చదువుకున్న వారితో పాటు చదువు లేని వారికి కూడా కంపెనీలో లేబర్ ఉద్యోగాలు దొరుకుతాయని ఈ నియోజకవర్గంలో ఇది మొదటి ఫ్యాక్టరీ అని 20 ఎకరాల్లో ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని అన్నారు. దీనిని చూసి ఇతర కంపెనీలో ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపిస్తాయని అన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలు దొరకడంతో పాటు రైతుల ఉత్పత్తులకు గిరాకి పెరుగుతుందని రైతులు దీనికి సపోర్ట్ చేయాలని అన్నారు. తాను గతంలో భూములు ఇచ్చిన రైతుల తరపున సొంతగా 40 లక్షల రూపాయలు ఖర్చు చేసి కోర్టులో రైతులకు మేలు జరిగేలా చూశానని అన్నారు. ఫ్యాక్టరీలో నిర్మాణం వలన ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా లోకల్ గానే గౌరవంగా తలెత్తి బతికేలా ఉపాధి పొందవచ్చు అని అన్నారు.జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో కూడా ఎంప్లాయిమెంట్ కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యమని దాని ప్రకారం ఇక్కడ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసిన వివేక్ ఆగ్రోస్ కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు. గాంధారి ప్రాంతం కాశ్మీర్ లాగా అందంగా కనబడుతుందని అన్నారు. జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న ఈ ప్రాంతం పరిశ్రమల ఏర్పాటుకు మరొక రెండు, మూడు వేల ఎకరాల భూములను సేకరిస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా చాలా అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు.

## ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ పార్టీకి బిగ్ షాక్.

### ఎమ్మెల్యే మదన్మోహన్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఅర్‌యస్ కౌన్సిలర్స్.

ఎల్లారెడ్డి,ఆగస్టు 31సూర్య మేజర్ న్యూస్ : ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి బలం రోజు రోజుకు పుంజుకుంటుంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే మదన్మోహన్ సమక్షంలో శనివారం హైదరాబాదు లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. మదన్ మోహన్ రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఎల్లారెడ్డి పురపాలక అభివృద్ధి తమ లక్ష్యంగా భావించిన కౌన్సిలర్లు ఎమ్మెల్యే మదన్మోహన్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ నునుగొండ భూదేవి శ్రీనివాస్, ఒకటవ వార్డ్ కౌన్సిలర్ అల్లం శ్రీనివాస్, పదవ వార్డ్ కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్, ఆరో వార్డ్ కౌన్సిలర్ సంఘాని బాలమని పోచయ్య, 12వ వార్డ్ కౌన్సిలర్ నీలకంఠం, బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మదన్మోహన్ రావు మాట్లాడుతూ., ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట రామిరెడ్డి, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కురుమ సాయిబాబా, ఎల్లారెడ్డి మండలంలోని జంగమయ్యపల్లి మాజీ సర్పంచ్ రజిత వెంకట రామిరెడ్డి, తిమ్మారెడ్డి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, గాదె తిరుపతి, నాగం గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

